06ATP27_06ATP27.qxd 18-11-2025 PM 11:49 Page 1



## విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు



పోటీ పరీక్షలు నిర్వహించిన దృశ్యం

రొళ్ల నవంబర్18 ప్రభాతవార్త:

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం రొళ్ల గ్రంథాలయ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోటీ పరీక్షలు నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి, విద్యార్థులకు వ్యాసరచన వకృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. గ్రంథాలయ ఆవశ్యకత అంశాలపై గీసిన చిత్రాలు రాసిన వ్యాసాలు పాఠకులకు ఆలోచింపజేశాయి. విజేతలకు ఈనెల 20వ తేదీన బహుమతులు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారితో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కృష్ణ ఉపాధ్యాయులు యంజరప్ప తదితరులు పాల్గొన్నారు .

## నేడు ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీల సమావేశానికి తరలిరండి

అమరాపురం నవంబర్ 18 ప్రభాతవార్త



మండల కన్వీనర్ కృష్ణమూర్తి దృశ్యం

అమరాపురం మండలంలోని కూటమి నాయకులు మరియు రైతులు నేడు మధ్యాహ్నం 2 గంటలకు పీఎం కిసాన్అన్నదాతా సుఖీభవ నిధులు విడుదల సందర్భంగా గుడిబండ మండలం దేవరహట్టి గ్రామం వద్ద చిత్రశేఖర్ తోటలో జరుగు రైతుల సమావేశానికి అత్యధిక సంఖ్యలో తరలిరావాలని అమరాపురం టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి పిలుపునిచ్చారు. ముఖ్య అతిథులు మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మరియు రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర టిడిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తిలు హాజరు అవుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేయుచున్న రాష్ట్ర వాటా కింద రూ.5 వేలు, కేంద్రం వాటా కింద రూ.2 వేలు జమ చేయు కార్యక్రమంపై రైతులతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు కావు నఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా ఆయన కోరారు

## బహుజన చైతన్య వేదిక మండల కమిటీ ఎన్నిక

సోమందేపల్లి నవంబర్ 18 ప్రభాత వార్త



నూతనంగా కమిటీకి ఎన్నికైన వారు

మండల కేంద్రంలో బహుజన చైతన్య వేదిక నూతన మండల కమిటీ ఎన్నిక చేసుకోవడం జరినది. ఈ ఎన్నిక కు రాష్ట్ర కమిటీ,జిల్లా కమిటీ, నియోజకవర్గ వివిధ కమిటీ లోని నాయకులు మాట్లాడుతూ బహుజన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసి,గ్రామ స్థాయిలో మండల స్థాయిలో బహుజనుల సమస్యల పైన కమిటీ పనిచేయాలని,ఎప్పటి కప్పుడు ప్రజా సమస్యలపైన రాజీ లేని పోరాటాలు చేయాలని,ప్రజలలో మన సేవలను స్మరించుకొనే విధముగా మ్నన పని తీరు ఉండాలని తెలియజేసినారు“, అనంతరం జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యులు నూతనముగా ఎన్నిక అయిన కమిటీకి శాలువ పూలమాలలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెనుకొండ రవికుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగేపల్లి నాగరాజు,రాష్ట్ర గౌరవ సలహాదారులు రొద్ద బాబు,జిల్లా గౌరవ సలహాదారులు భీచిగానిపల్లి రామాంజినప్ప,రంగేపల్లి కదిరప్ప,పరిగి మండల అధ్యక్షులు నరేష్,జిల్లా యువత్ ప్రెసిడెంట్ పొడేటి రామ దాస్,తదితరులు పాల్గొన్నారు......

## కుష్టి వ్యాధిపై నివారణకు నవంబర్ 30 వరకు అవగాహన కార్యక్రమాలు

:సూపర్ వైజర్ రామ్ కుమార్

తాడిమర్రి నవంబర్ 18 (ప్రభాతవార్త)



కుష్టి వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

కుష్టు వ్యాధి ప్రబలకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించాలని వ్యాధి లక్షణాలు కనిపించగానే వైద్యులను సంప్రదించి తగిన చికిత్సలు చేయించుకోవాలని సూపర్వైజర్ రామ్ కుమార్ సూచించారు. మంగళవారం పెద్దకోట్ల గ్రామంలో కుష్టు వ్యాధిపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణ కోసం మండల వ్యాప్తంగా ఈనెల 30వ తేదీ వరకు ప్రత్యేక సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాగి రంగు మచ్చలు, కాళ్ళ చేతులు వంకర్లు పోవడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే తగిన జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఏ జానకిరామ్, ఏఎన్ఎం రమాదేవి, ఏ ఎస్ హెచ్ ఎ అనూష తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రపంచ స్థాయిలో నైపుణ్య, సృజనాత్మక, ఆలోచన మెరుగుపరచుకోవాలి

: గ్రంథాలయ అధికారి సీనా నాయక్

తాడిమర్రి నవంబర్ 18 (ప్రభాతవార్త)

విద్యార్థి దశ నుండే ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, కృషి పట్టుదలతో పోటీ పరీక్షల్లో నిలదొక్కుకొని ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని గ్రంథాలయ అధికారి సీనానాయక్, తాడిమర్రిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ, ఉపాధ్యాయులు పర్వీన భాను, పుష్ప రాగిణి, నాగజ్యోతి, శ్రీనివాసులు తదితరులు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. 58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత్వం, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాలలో లభించే అనేక విలువైన పుస్తకాల వల్ల విద్యార్థులకు పోటీ ప్రపంచంలో విశ్లేషణాత్మక నైపుణ్యాలు సృజనాత్మక ఆలోచనలు మెరుగుపడతాయని అన్నారు. అలాగే యువతలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను ఉపయోగించుకొని విజ్ఞానాన్ని సేవలను పందిపుచ్చుకోవాలని కోరారు.

## పాస్టర్లు కు దుప్పట్లు పంపిణీ ఘనముగా యేసుక్రీస్తు శాంతి



పాస్టర్లు కు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ముఖ్య ప్రసంగీకులు పెనూయోలు



పాస్టర్లు సమావేశానికి హాజరయిన ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల దైవజనులు

గుమ్మఘట్ట నవంబర్ 18 ప్రభాతవార్త

దేవుని కృపలో మండల పరిధిలో గోనబావి గ్రామంలో షాలేము క్రిష్టియన్ బ్రదరన్ అసెంబ్లీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సువార్త స్వగృహమునందు ప్రత్యేక సేవకులు సదస్సు లో పాస్టర్లు కు దుప్పట్లు పంపిణీ చేశారు మరియు బేలోడు గ్రామంలో యేసుక్రీస్తు శాంతి సువార్త పరిచర్య దేవుడు ఘనంగా జరిగించినాడు యేసుక్రీస్తు సమస్త మానవాళికి శాంతి సమాధానాన్ని ఇవ్వడానికి వచ్చాడని క్రమము మంచితనము జాలి దయ మంచి గుణ లక్షణాలు యేసుప్రభువు దేవుని వలె కలిగి ఉండాలని అందరూ సన్మార్గంలో జీవించాలని దైవజనులు పెనూయోలు పేర్కొన్నారు చేరువచ్చిన పాస్టర్లు సమావేశం లో ప్రసంగిస్తూ ఏసుక్రీస్తు ప్రభువు పాప మానవళి కొరకు సంపూర్ణంగా తన రక్తాన్ని చిందించి ప్రతి పాప మానవుల కొరకు మరణించి సమాధి చేయబడి తిరిగి లేచాడు పాప మానవుల కొరకు సంపూర్ణంగా తన రక్తాన్ని కార్చాడు అని సాటి మనసులకు ఒకరికొకరు మంచి మనసుతో సహాయం చేసే గుణం అలవర్చుకోవాలని దైవజనులు ఏలియా వివరించారు ,యేసుక్రీస్తు సిలువ రక్తం ద్వారా మానవుల పాపములన్ని క్షమించబడ్డాయని విశ్వసించిన వారికి నిత్యజీవం లభిస్తుందని సద్గుణము కలిగి భవిష్యత్ తరాలకి మంచి శ్రేయస్సు ఉండే విధముగా అందరు కూడా పొరుగు వారికి ఒకరికొకరు సహాయం చేసే గుణం అలవర్చుకోవాలని రోజువారీగా మనం కలిగి ఉన్న ఊపిరిని దేవుడు అనుగ్రహించాడని భక్తి మార్గంలో సాగుతూ పొరుగు వారికి అత్యవసర సమయంలో మేలు కరమైన సహకారాలు అందించాలని సంఘ నాయకులు గోనబావి జాన్ పాల్ తెలియజేశారు ప్రత్యేక తెలంగాణ సువార్త బృందం ద్వారా వచ్చిన సేవకులందరికీ కుటుంబాలలో శాంతి సమాధానం పొలాల్లో లాభసాటి అందరి జీవితాల్లో గొప్ప అభివృద్ధిని దేవుడు సహాయం చేయాలని ప్రత్యేక ప్రార్థనలు చేయడమైనది ప్రత్యేకగీతములతో గ్రామంలో శాంతి సువార్తను ప్రతివారికిని నెమ్మది కలిగి చేయాలని ప్రార్థించడం జరిగింది తదనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ముఖ్య ప్రసంగీకులు పెనూయోలు మరియు తెలంగాణ ప్రాంతాల దైవజనులు ఏలియా యాకోబు చేతులు మీదుగా పాస్టర్లు కు దుప్పట్లు పంపిణీ చేశారు అనంతరం దైవజనులు పెనూయోలు ను శాలువా తో సత్కరించి సన్మానించారు ఈ కార్యక్రమంలో దైవజనులు పెనూయోలు ,ఏలియా, యాకోబు, ఆనందరాజు ,నెహెమ్యా, సుధాకర్, రామచంద్ర, కిరణ్ కుమార్,పరమేష్,మరియు సేవకులు బెలేడు మోషే జేమ్స్ జాన్సన్ ఇస్సాకు చందు, సంఘపెద్ద తిమోతి మరియు సువార్తమ్మ ఫిలిప్పీ లేటు కుటుంబ సభ్యులు అనేకులు పాల్గొన్నారు

## బాలల హక్కుల వారోత్సవాలు



బాలల హక్కుల పై వివరిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

రొళ్ల నవంబర్ 18 ప్రభత వార్త;

మండలంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు.ముందుగా మండలంలోని వట్టే బెట్ట జడ్పీ పాఠశాల విద్యార్థులతో రోడ్డుపై ర్యాలీ నిర్వహించి బాలికలకు వారి హక్కులపై అవగాహన కల్పించారు. అనంతరం వట్టే బెట్ట సమీపంలోని కొత్త పాల్యం శ్రీ వెంకటేశ్వర స్వామి కమ్యూనిటీ భవనంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిడిపిఓ నాగమల్లేశ్వరి,సూపర్వైజర్ లీలావతి మాట్లాడుతూ..బాలలు బాగా చదువుకోవాలని, బడి మానేయవద్దని సూచించారు.బాల కార్మిక వ్యవస్థపై,బాల్య వివాహాలు, ఆన్లైన్ మోసాలు, పిల్లలపై అత్యాచారాలు, తదితర అంశాలపై వివరించారు. బాలల హక్కులపై చైతన్యం కల్పించే దిశగా ఈ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప, మడకశిర చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగమల్లేశ్వరి, ఆర్డిటి మడకశిర రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున,ఏరియా టీమ్ లీడర్ ఓబులేష్ , కౌన్సిలర్ శివాలత, సోషల్ వెల్ఫేర్ వనజాక్షి, తదితర అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మ రుణం తీర్చుకునే భాగ్యం దక్కింది



ముస్లిం మైనార్టీల అన్నదాన దృశ్యం

సోమందేపల్లి నవంబర్ 18 ప్రభాత వార్త

సమాజం లో తల్లి పాత్ర ఎంతో కీలకం ,అమ్మ ప్రత్యక్ష దేవత , సృష్టికి అమ్మ మూలం అని ముస్లిం మైనార్టీలో పేర్కొన్నారు మండలకేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రి లో మంగళవారం గర్భిణీలకు ముస్లిం మైనారిటీలు అన్నదానం చేశారు వివిధ ఆరోగ్య పరీక్షలకు వచ్చే గర్భిణీలకు ప్రభుత్వ వైద్యులు ఓంకార్,ఆయేషా బేగం ఆధ్వర్యం లో పరీక్షలు చేస్తారు,ఈ సందర్భంగా గత 10 నెలలుగా గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీలు గర్భిణీలకు అన్నదానం చేస్తున్నారు,ఇందులో భాగంగా మేస్త్రి అక్రమ్ భాష,వెల్డింగ్ షాపు సేక్షా,జామియా మసీదు ముతువల్లి మహమ్మద్,కార్యదర్శి కుళ్ళయప్ప,గూని కుళ్ళయప్ప ల ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యురాలు ఆయేషా బేగం సమక్షం లో అన్నదానం చేశారు,ప్రతి కాబోయే తల్లి తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రభుత్వ వైద్యులు చెప్పే సలహాలు పాటించాలన్నారు ప్రతి తల్లికి అన్నదానం చేయడం మా అదృష్టం అని,పవిత్ర రంజాన్ మాసం లో మొదలు పెట్టిన ఈ కార్యం నిరంతరం గా కొనసాగిస్తాం అన్నారు ,ఈ కార్యక్రమంలో ఆన్సర్ , బంగారు షాప్ షాషా,త్యాగి,ద్నిరవీంద్ర, ముస్లిం మైనారిటీ కమ్యూనిటీ మీడియా ప్రతినిధి బాబాఫక్రొద్దీన్, కుల్లయప్ప తదితరులు పాల్గొన్నారు...

## పారిశుద్ధం ఆరోగ్యం పై అవగాహన సదస్సు ..

మడకశిర టౌన్ నవంబర్ 18 ప్రభాతవార్త.

మడకశిర మండల పరిధిలోని మెళవాయి గ్రామం పంచాయతీలో మంగళవారం పారిశుధ్యం ఆరోగ్యం పై అవగాహన సదస్సును ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కిష్టప్ప ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు నిర్వహించారు.డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ టు అధికారి క్రిష్టప్ప గ్రామంలో ప్రజలలో ఆరోగ్యం పై చైతన్యం కల్పించారు పర్యావరణ పరిశుభ్రత,మరుగుదొడ్ల వినియోగం మురికి కాలువల నిర్మాణపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఉపశమనం కల్పించిన జీరో ఎయిట్

డి.హిరెహాళ్ నవంబరు 18 ప్రభాతవార్త



రైతుల భూములకు సంబంధించిన జీరో ఎయిట్ 22ఎ లో ఉన్న భూములకు కూటమి ప్రభుత్వం బంధ విముక్తి కల్పించింది. మంగళవారం డి.హిరెహాళ్ మండల తసిల్దార్ శ్రీనివాసులు రెవెన్యూ కార్యాలయంలోనే తన చాంబర్లో విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని 22ఎ లో ఉన్న రైతుల సొంత భూములకు విముక్తి కల్పించి రైతులకు ఉప సంఘం కల్పించడం జరిగిందని ఆయన చెప్పారు. మండలంలో జీరో ఎయిట్ లో 59 మంది రైతులకు చెందిన భూములు ఉండగా 52 మంది రైతుల భూములకు జిల్లా కలెక్టర్ నిబంధనలు తొలగిస్తూ ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరిగిందని 22ఏ నుండి తొలగించడంతో సొంత రైతులకు ఆ భూములపై హక్కులు కల్పించినట్లు అయిందని ఆయన తెలిపారు. మరో ఏడు మంది రైతులకు చెందిన 22 ఏ లోని భూములకు సరైన ధ్రువీకరణ పత్రాలు జత చేయకపోవడంతో వాయిదా వేయడం జరిగిందని రైతులు ప్రొసీడింగ్స్ ఆగాయన్నారు. బాధిత రైతులకు సమాచారం అందించి వారి నుండి లింక్ డాక్యుమెంట్స్ ధ్రువీకరణ పత్రాలను తెప్పించుకొని వాటిని కూడా పరిష్కరిస్తామని ఆయన వివరించారు. గత వైసిపి ప్రభుత్వం లో ఫ్రీ హోల్డ్ పేరుతో జీరో ఎయిట్ 22ఎ లో ఉంచడంతో రైతులు ఇప్పటివరకు భూమిపై హక్కులను కోల్పోయి నానా ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది.

## గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు



వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం నవంబర్ 18 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండల కేంద్రంలోని శాఖా గ్రంథాలయం నందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయాధికారి బి. ఎర్రిస్వామి ఆధ్వర్యంలో బ్రహ్మసముద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లోని విద్యార్థినీ విద్యార్థులకు వ్యాస రచన మరియు చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగినవి. ప్రధానోపాధ్యాయులు చంద్రమోళి మాట్లాడుతూ ఈ పోటీల వలన విద్యార్థినీ విద్యార్థులకు చిన్న తనం నుండి పోటీ తత్తం అలపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి బి ఎర్రిస్వామి, మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా నిర్వహిస్తున్న పోటీలలో పాల్గొనాలని మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయాన్ని, పుస్తకాలను సద్వినియోగం చేసుకొని మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు రవికుమార్, గణిత ఉపాధ్యాయురాలు వేదవతి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు . ఈ పోటీలలో గెలుపొందిన వారికి గ్రంథాలయ వారోత్సవాల ముగింపు రోజున అనగా 20 వ తేదీన బహుమతులు ప్రదానం చేయబడం జరుత్తు దని గ్రంథాల అధికారి తెలియ చేశారు.

## పురాతన విగ్రహం లభ్యం

గాండ్లపెంట ప్రభాతవార్త నవంబర్ 18

మండలంలోని కటారిపల్లి పంచాయతీలో వెంకట్ నారాయణ రెడ్డి పొలంలో ట్రాక్టర్ తో దున్నుతుండగా పురాతనమైన శ్రీకృష్ణుని విగ్రహం మడకలకు తగులుకొని బయటపడింది విగ్రహాన్ని చూడడానికి గ్రామ ప్రజలు భారీగా తరలి వెళ్లారు ఈ విగ్రహం పురాతన శ్రీకృష్ణ విగ్రహంగా గుర్తించారు అయితే విగ్రహం మధ్యలోకి విరిగిపోవడం జరిగింది

## పర్యావరణ పరిరక్షణ, పచ్చదనంపై మొదలైన శిక్షణా కార్యక్రమం

-వివిధ అంశాలను తెలియజేసిన ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్



శిక్షణా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్

ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త

గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించి పచ్చదనాన్ని పెంపొందించడంలో గ్రామ ప్రజలతో సమన్వయం చేసుకొని ముందుకెళ్లాలని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ సూచించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడంపై 3 రోజులపాటు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం మంగళవారం పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రారంభమైంది. తొలి రోజు శిక్షణలో భాగంగా మండలంలోని పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారులకు శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి అవి పెరిగి పెద్దవయ్యేలా సంరక్షించాలన్నారు. చెత్తాచెదారాన్ని ఎక్కడ పడితే అక్కడ పారబోయకుండా వీధులను శుభ్రంగా ఉంచుకోవడంవల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలన్నారు. పర్యావరణ పరిరక్షణ, మొక్కలు పెంపకంవల్ల వాయు కాలుష్యం తగ్గి ఆరోగ్యంగా ఉంటామని వివరించారు. కాగా శిక్షణా కార్యక్రమానికి అనేక పంచాయతీ సర్పంచులు హాజరు కాకపోవడం విశేషం. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో శంకర్, ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త

మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి గ్రంథాలయంలో 58 గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం చెన్నేకొత్తపల్లి శాఖా గ్రంథాలయ అధికారి జయరాం ఆధ్వర్యంలో వ్యాసరచన, వక తృత్వ, క్విజ్, పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హై స్కూలు హెచ్ఎం ఓబులమ్మ హాజరయ్యారు. విద్యార్థులకు గ్రంథాలయంలో వ్యాసరచన, వకృత్వ, క్విజ్, పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కథలు ప్రజలపై ఏవిధమైన ప్రభావాన్ని చూపిస్తాయి. అనేక అంశాలపై ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జయరాం ఉపాధ్యాయులు దాసరి నారాయణ, నాగరత్నమ్మ, రాము పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యర్థులకు వారోత్సవల ముగింపు రోజున బహుమతులు ఇవ్వడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి తెలియజేశారు.

## లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో మరోమారు వాయిదాపడ్డ వేలాలు..!

- సరైన పాట రాకపోవడంతో వేలాలు వాయిదా వేసిన దేవస్థానం ఈవో
- ఆలయ ఆదాయానికి గండికొట్టడానికి కొనసాగిన సిండికేట్ పర్వం

ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త



వేలం నిర్వహిస్తున్న దేవస్థానం కార్యనిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి సిబ్బంది



తల నీలాల హుండీ తెరవకుండా గత ఏడాది పాటదారుడు అడ్డుకొంటున్న దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో మంగళవారం జరిగిన తలానీలాలు ప్రోగు చేసుకొను హక్కు, పాత్ర సామానులు బాడుగకు ఇచ్చుకొను హక్కు, ఇదివరకే ప్రోగు చేసిన తలనీలాలను కొనగోలు హక్కుకై నిర్వహించిన బహిరంగ వేలాలు ముచ్చటగా 3వ సారి కూడా సరైన పాటరాక వాయిదా పడ్డాయి. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి సి.ఎన్.తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు ఉప కమీషనర్ కార్యాలయం జేఏ వై.రమేష్ పర్యవేక్షణలో ఉదయం తొలుత తలనీలాలు ప్రోగు చేసుకొను హక్కుకై వేలం జరుగగా 5 లక్షల రూపాయల వంతున ముగ్గురు మాత్రమే డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొన్నారు. దేవస్థానం పాటగా 25 లక్షల రూపాయల నుండి వేలం ప్రారంభించగా వేలంపాట పాడేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో డిపాజిటర్ల అభ్యర్థన మేరకు 15 లక్షల నుండి ప్రారంభించారు. అయితే సిండికేట్ కారణంగా 15.2 లక్షల వద్దే వేలం ఆగిపోయింది. దీంతో ఈవో సరైన పాట రానుందున వేలం వాయిదా వేస్తున్నామని ప్రకటించారు. గత ఏడాది ఈ వేలంపాట 27 లక్షలకు ఖరారై ఉండటం విశేషం. ఈ ఏడాది తలనీలాల వేలంను ఈ-టెండర్/సీల్డ్ టెండర్ కూడా నిర్వహించగా టెండర్లు దాఖలు కాలేదు. అనంతరం పాత్ర సామానులు బాడుగకు ఇచ్చుకొను హక్కుకై వేలం నిర్వహించగా దేవస్థానం నిర్ణయించిన మేరకు లక్ష రూపాయల వంతున నలుగురు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొన్నారు. దేవస్థానం పాటగా 3 లక్షల రూపాయల నుండి వేలం ప్రారంభించినా ఎవరూ ముందుకు రాకపోవడంతో 2 లక్షలకు తగ్గించినా అదే పరిస్థితి కనబడింది. దీంతో ఆ వేలాన్ని కూడా వాయిదా వేశారు. గత ఏడాది సదరు వేలం 5.75 లక్షలకు ఖరారై ఉండటం విశేషం. ఇక ఈ ఏడాది 13-08-25 నుండి 18-11-25 వరకు భక్తులు శ్రీవారికి సమర్పించిన, ప్రోగు చేయబడిన తలనీలాల వేలంలో రసాభస చోటుచేసుకుంది. ప్రోగు చేసిన తలనీలాల హుండీలో తనకు సంబంధించిన తలనీలాలు ఉన్నాయని సదరు హుండీ తెరవకుండా గత ఏడాది పాటదారుడు అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు అక్కడ నాటకీయ పరిణామం చోటు చేసుకొంది. చివరికి గత ఏడాది పాటదారుడి సమక్షంలో సదరు తలనీలాల హుండీ తెరిచి వాటి విక్రయానికి వేలం నిర్వహించగా డిపాజిట్లు చెల్లించడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో వేలం వాయిదా వేశారు. ఇదిలా ఉండగా లక్ష్మినరసింహస్వామి ఆలయంకు చెందిన ఆమిద్యాల, మోపిడి, చిన్నముష్టూరు, పెద్దముష్టూరు, కోనాపురం, రాచర్ల తండా, మూలగిరిపల్లి గ్రామాల్లోని భూములను కౌలుకు ఇవ్వడానికి బహిరంగ వేలం జరుగాల్సి ఉండగా గుత్తదారులు ఎవ్వరూ ముందుకు రాకపోవడంతో వేలం వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎన్.విజయభాస్కర్, రేగటి నాగరాజు, మోపిడి గోవిందు, చాబాల ఎర్రిస్వామి, ఆమిద్యాల రాజశేఖర్, బి.రామాంజినేయులు, దబ్బర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని కె.భరణి

-సన్మానించిన ప్రధానోపాధ్యాయురాలు, ఫిజికల్ డైరెక్టర్

ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త



యోగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని కె.భరణిను సన్మానించిన హెచ్ఎం, పీడీ

ఉరవకొండ పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని కె.భరణి యోగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.అనీతకుమారి, ఫిజికల్ డైరెక్టర్ ఎస్.రుక్మిణి మంగళవారం తెలిపారు. జిల్లాస్థాయిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహించిన యోగా అండర్-17 విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని కె.భరణి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని కె.భరణిను వారు షాలువాకప్పి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం 2వ విడత సాయం

-నియోజకవర్గంలో 47,680 మంది రైతుల ఖాతాల్లోకి రూ.32.83 కోట్లు

-వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ

ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద బుధవారం రైతుల బ్యాంకు ఖాతాల్లోకి 2వ విడత ఆర్థిక సాయం జమ కానుందని వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ పంట పెట్టుబడుల కోసం ప్రభుత్వం అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద సాగు భూమిని సమీష్టిగా కలిగివున్న భూస్వామి రైతు కుటుంబాలకు, ఆర్డీఎఫ్ఆర్ భూములను సాగు చేసుకునే రైతుల కుటుంబాలకు ఏడాదికి 20,000 రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందించడం జరుగుతోందన్నారు. ఇందులో పీఎం కిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి 6,000 రూపాయలు ప్రయోజనం ఉంటుందన్నారు. పీఎం కిసాన్ ద్వారా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి మూడు దశలో 6,000 రూపాయలు జమ చేయబడుతుందన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి జూలై మధ్య దశ 2,000 రూపాయలు, ఆగస్టు నుండి నవంబర్ మధ్య రెండవ దశ 2,000 రూపాయలు, డిసెంబర్ నుండి మార్చి మధ్య మూడవ దశ 2,000 రూపాయలు సాయం అందించడం జరుగుతుందన్నారు. 19వ తేదీన కేంద్రం అందించే 2,000 రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం అందించే 3,000 రూపాయలు సాయం రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఉరవకొండ నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో 47,680 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి మొత్తం 32.83 కోట్లు జమ కానుండగా ఇందులో అన్నదాత సుఖీభవ కింద 23.84 కోట్లు, పీఎం కిసాన్ కింద 8.99 కోట్ల రూపాయలు ఉందన్నారు. ఉరవకొండ మండలంలో 8,818 మంది రైతులకు 6.08 కోట్ల రూపాయలు, వజ్రకరూరు మండలంలోని 10,789 మంది రైతులకు 7.47 కోట్ల రూపాయలు, విడపనకల్లు మండలంలోని 10,568 మంది రైతులకు 7.23 కోట్ల రూపాయలు, బెలుగుప్ప మండలంలోని 8,051 మంది రైతులకు 6.31 కోట్ల రూపాయలు, కూడేరు మండలంలోని 9,454 మంది రైతులకు 5.74 కోట్ల రూపాయలు సాయం జమ కానుందని ఏడీఏ ఎస్.సత్యనారాయణ వివరించారు.

05ATP17_05ATP17.qxd 19-11-2025 AM 12:44 Page 1



## దర్గా హొన్నూరు నుండి ఉరవకొండకు విద్యార్థుల కోసం బడి బస్సు నడపండి

-ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు ఏఐఎస్ఎఫ్ వినతిపత్రం

ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త



ఏఐఎస్ఎఫ్: ఉరవకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ హంపన్నకు వినతిపత్రం అందిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఉరవకొండ ఆర్టీసీ డిపో ద్వారా దర్గా హొన్నూరు నుండి గోవిందవాడ, పాల్తూరు, ఉండబండ మీదుగా ఉరవకొండకు ప్రత్యేకంగా బడి బస్సు నడిపి విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దూరం చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు కోరారు. ఈమేరకు మంగళవారం ఆర్టీసీ డిపో మేనేజర్ హంపన్నకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు మంజునాథ్‌నాయక్ మాట్లాడుతూ దర్గా హొన్నూరు, గోవిందవాడ, పాల్తూరు, ఉండబండ గ్రామాల నుండి ఉరవకొండ పట్టణంలోని పాఠశాల, కళాశాలలకు పదుల సంఖ్యలో విద్యార్థులు వస్తున్నారని అయితే వారికి సరైన సమయానికి బస్సు సౌకర్యం లేకపోవడంతో, ఉన్న బస్సు కిక్కిరిసిన ప్రయాణీకులతో రాకపోకలు సాగిస్తుండటంతో కనీసం నిలబడానికి కూడా స్థలంలేక ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఆలస్యంగా పాఠశాలలు, కళాశాలలకు చేరుకొంటున్నారని వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక బడి బస్సు నడపాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ నాయకులు సుధాకర్, లాలు, అమరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్ణేశ్వర స్వామి కార్తిక మాస పూజలు

అగళి, నవంబర్ 18 ప్రభాతవార్త



కార్తిక మాసం మంగళవారం రత్నగిరిలో వెలిసిన శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్ణ స్వామిని వివిధ రకాల పూలతో అలంకరించారు. ముందుగా వేకువజామునుండే స్వామికి అభిషేకాలు నిర్వహించారు. సుబ్రహ్మణ్య స్వామి పూజలో పాల్గొంటే పిల్లలు లేని వారికి జన్మిస్తారని, వివాహాలు కానివారికి వివాహాలు జరుగుతాయని, ఐశ్వర్యం సిద్దిస్తుందని, అంతా మంచే జరుగుతుందని భక్తుల విశ్వాసం. మహా మంగళహారతి అనంతరం భక్తులకు ప్రసాదాన్ని వితరణచేశారు. అగళి, రొళ్ల మండలాల్లో రత్నగిరిలోనే సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం ఉంది. భక్తులు స్వామి పూజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

## అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ నిధుల విడుదల సందర్భంగా రైతు తోటలో సమావేశం

- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు

అగళి, నవంబర్ 18 ప్రభాతవార్త

19వ తేది బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధులు విడుదల సందర్భంగా గుడిబండ మండలం దేవరహట్టి గ్రామం చిత్రశేఖర్ అనే రైతు తోటలో జరుగు రైతు సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి హాజరు అవుతారని జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, మార్కెట్‌యార్డు డైరెక్టర్ కెంచు యాదవ్, జయరామ్ తదితరులు కోరారు. రైతులకాతాల్లోకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రూ.7వేలు జమా చేయనున్నాయి. ఇందులో రాష్ట్రం వాటా 5వేలు కాగా కేంద్రం వాటా 2వేలు జమా చేస్తారని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సమావేశానికి రైతులు, నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు.

పత్రికా ప్రకటన

## గ్రంథాలయాల ఆవశ్యకతపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

-ఉరవకొండ శాఖా గ్రంథాలయంలో కొనసాగుతున్న వారోత్సవాలు

ఉరవకొండ, నవంబర్ 18 ప్రభాతవార్త

ఉరవకొండ శాఖా గ్రంథాలయంలో ఈనెల 14వ తేదీ నుండి జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిన జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం నేటి సమాజనంలో గ్రంథాలయాల ఆవశ్యకత అనే అంశంపై వ్యాసరచన పోటీలు జరిగాయి. శాఖా గ్రంథాలయ అధికారి వై.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడంలో భాగంగా పోటీలు జరుగగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఈనెల 20వ తేదీన వారోత్సవాల ముగింపురోజు ముఖ్య అతిథుల చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందించడం జరుగుతుందని ఆయన వివరించారు.

## 97వ రాయలసీమ ఆత్మగౌరవ నామకరణ కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త



సంబరాలను చేసుకుంటున్న దృశ్యం

అనంతపురంలోని పప్పూరు రామాచార్యుల విగ్రహానికి తెలుగు వెలుగు టీవీ రెడ్డి, పూల మాలలు వేసి నివాళులు అర్పించగా 97వ రాయలసీమ ఆత్మగౌరవ నామకరణం సందర్భంగా రామాంజనేయులు కేకు కట్ చేయగా రాయలసీమ నినాదాలతో, హక్కులతో పప్పూరు రామాచార్యుల విగ్రహం దగ్గర మారుమోగాయి. ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ.. రాయలసీమ అని మనం ఈరోజు పిలుచుకుంటున్న మన ప్రాంతానికి 1928 ముందు దత్త మండలాలు అనే పేరుతో పిలువబడేది. రాయలసీమ అంటే ఆత్మగౌరవానికి, తెగువకు, సాహసానికి పెట్టింది పేరు. అలాంటి రాయలసీమను దత్త మండలాలుగా పిలవబడడం అది సీమ ఆత్మగౌరవాన్ని కోల్పోయినట్లు అవుతుందని భావించిన నాటి రాయలసీమ నాయకులు చిలుకూరి నారాయణరావు సీమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టే కొత్త ప్రతిపాదనను 1928లో నంద్యాలలో జరిగిన ఆంధ్ర మహాసభ సమావేశంలో దత్త మండలాలను తీసివేసి రాయలసీమ అనే పేరుతో ఈ ప్రాంత ఆత్మగౌరవాన్ని కాపాడాలని గౌరవ ప్రతిపాదనను సభ ముందు పెట్టారు. ఈ నామకరణ దినోత్సవ కార్యక్రమాన్ని రాయలసీమ విద్యావంతుల వేదిక నిర్వహించగా ప్రజా కళామండలి అధ్యక్షులు చంద్రన్న రాయలసీమ పాటతో ప్రారంభించారు. వేమన అధ్యయన వేదిక అప్పిరెడ్డి హరినాథ్ రెడ్డి, స్టార్ యూత్ ఫెడరేషన్, విశ్వనాథ్ వర్మ, కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు నల్లప్ప, సిపిఐ లిబరేషన్ నాయకులు వేమన, ఐసా నాయకులు బాలకృష్ణ, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా నాయకులు అల్తాఫ్, ఓపిడియర్ జిల్లా యువ నాయకులు జి.ప్రకాష్, రాయలసీమ విద్యార్థి నాయకులు బికేఎస్ సాయి, సునీల్, ఇతర ప్రజా సంఘాల నాయకులు విద్యార్థులు పాల్గొని రాయలసీమ నామకరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## కార్తిక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత

రామగిరి, నవంబర్ 18 ప్రభాతవార్త



కార్తిక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

కార్తీకమాసం పర్వదినం సందర్భంగా వెంకటాపురం గ్రామంలోని ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానం దగ్గర ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ కార్తీక దీపం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ అనంతరం పరిటాల రవీంద్ర ఘాట్ వద్ద కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మండల వైద్యాధికారి కార్తిక్ రెడ్డి మృతదేహానికి నివాళులు



నివాళులు అర్పిస్తున్న మండల అధికారులు, మండల నాయకులు

బెలుగుప్ప, నవంబర్ 18 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలో దుద్దేకుంట గ్రామంలో మంగళవారం మండల వైద్యాధికారి కార్తిక్ కుమార్‌రెడ్డి హంద్రీనీవా కాలువలో ఆదివారం గల్లంతైన కార్తిక్ కుమార్‌రెడ్డి మృతి చెందారు. అతని పార్థివ దేహాన్ని చూడటానికి మండల ఎంపిపి పెద్దన్న, తహశీల్దారు అనిల్‌కుమార్, డా.రాజేంద్ర ప్రసాద్, బెలుగుప్ప, శ్రీరంగపురంలో పని చేసే అధికారులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి పెద్దన్న మాట్లాడుతూ.. బెలుగుప్ప మండలానికి ఐదున్నర సంవత్సరాలు ప్రభుత్వ వైద్యాధికారిగా పని చేస్తూ మండలంలో అందరి ప్రజలను ఆప్యాంగా పలకరించి వైద్యం చేసేవాడని గుర్తు చేసుకున్నారు. అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు విచ్చేసి నివాళులు అర్పించారు. అతని భార్య శ్రావణ లక్ష్మి, వారి తల్లిదండ్రులు, చెల్లెలు, బంధువులు, శోక సంద్రంలో మునిగిపోయారు.

## యూరియా నీళ్లు తాగి 20 మేకలు, ఒక పొట్టేలు మృతి

బెలుగుప్ప, నవంబర్ 18 ప్రభాతవార్త



పొలంలో పడిఉన్న మేకల మృతదేహాలు



మృతి చెందిన రామాంజినమ్మ

బెలుగుప్ప మండల పరిధిలోని వీరాంజినేయ కొట్టాల గ్రామానికి చెందిన సంజీవులు 40 మేకలు, ఒక పొట్టేలు పొలాల్లో మేత మేస్తుండగా ఆ పొలం పక్కలోని తోటలో యూరియా నీళ్ల కలిపి మొక్కలకు పిచికారి నిమిత్తం నిల్వ ఉంచగా, వాటిని మేకలు తాగడంతో 40లో 20 మేకలు, ఒక పొట్టేలు అక్కడికక్కడే మృతి చెందాయి. వెంటనే అనిమిరెడ్డిపల్లి గ్రామ పశువైద్య సహాయకుడు ఎం.ఎరిస్వామి అక్కడకు వెళ్లి, ఇంకా 20 మేకలకు విరుగుడు మందు తాపి రక్షించారు. అది చూడటానికి వెళ్లిన మేకల కాపరుల బంధువు రామాంజినమ్మ అదే స్థలంలో రాయి తట్టుకుని కింద పడి మృతి చెందినట్లు వారు తెలిపారు. రూ.2.10లక్షల వరకు ఆర్థిక వాటిల్లినట్లు మేకల కాపర్లు తెలిపి దుక్కించారు. వెంటనే ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని వారు కోరారు.

## కుష్టి వ్యాధి లేని సమాజాన్ని నిర్మిద్దాం !

- ఆరోగ్యశాఖ జిల్లా లెప్రసీ అధికారి జయలక్ష్మి !

రాప్తాడు, నవంబర్ 18 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య శాఖ జిల్లా లెప్రసీ అధికారి జయలక్ష్మి

అవగాహన పెంచుకోవడం ద్వారా కుష్టి వ్యాధిని కొంతవరకు నివారించవచ్చని లెప్రసీ ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ జయలక్ష్మి, పిఎంఓ నాగన్న పేర్కొన్నారు. జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రజలను విద్యార్థులను కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రారంభంలో వ్యాధి తీవ్రత తక్కువగా ఉంటుందన్నారు. అదే విధంగా ఇంటింటి కార్యక్రమం ఈనెల 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగుతుందని ప్రతిరోజు ప్రతి ఆశ కార్యకర్త రోజుకు 20 ఇళ్ల వరకు కుష్టి వ్యాధి సర్వే చేయాలన్నారు ఇంటికి వెళ్ళినప్పుడు ఇంట్లో వారందరికీ స్పర్శ లేని రాగి రంగ మచ్చలు ఉన్నాయా కాళ్ళు చేతులు కండరాలతో బలహీనత కాళ్ళ నుండి చెప్పులు జారిపోవడం చెవి తమ్మెలు మందంగా మారిపోవడం కళ్ళు పూర్తిగా మూసుకో పోవడం వంటి ప్రశ్నలు అడిగి అనుమానంగా ఉన్న వారిని మెడికల్ ఆఫీసర్ దగ్గరికి పంపాలని తెలిపారు. వ్యాధి లక్షణాలు ఉన్నట్లు అనుమానం వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శివ కృష్ణ,డిపిఎమ్ఓ రామదాసు, సిహెచ్ఓ శివప్రసాద్, సూపర్వైజర్ అరుణ, ఎంపిహెచ్ ఎ.నారాయణస్వామి, ఏఎన్ఎం ఝాన్సీ ఆశలు చంద్రకళ, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డులను పునర్ ప్రారంభించాలి..!




కరపత్రాలను విడుదుల చేస్తున్న దృశ్యం

రాప్తాడు, నవంబర్ 18 ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునర్ ప్రారంభించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ నవంబరు 20వ తేదీన జిల్లా కలెక్టర్ ఆఫీస్ వద్ద జరుగు ధర్నాలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని రాప్తాడు మండల కేంద్రంలో కరపత్రాలు విడుదల చేసి, కరపత్రాలు ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా జిల్లా కార్యదర్శి, కార్యదర్శి మన్నిల రామాంజనేయులు మాట్లాడుతూ..భవన నిర్మాణ కార్మికులకు గత ప్రభుత్వం కార్మికులకు ఉన్న సంక్షేమ వెల్ఫేర్ బోర్డును నిలుపుదల చేసి తీరని అన్యాయం చేసింది. మేము అధికారంలోకి వస్తే వెంటనే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని చెప్పి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం వారి ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి ఎన్నికల్లో కార్మికుల ఓట్లు కొల్లగొట్టింది. గెలిచిన తర్వాత మాటమరిచిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బ్రహ్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ కుమార్, బోన నిర్మాణ కార్మికులు, సర్దార్, వెంకటేష్, రామలక్ష్మి, అలివేలమ్మ, సిఐటియు నాయకులు సుబ్బారావు, మల్లేష్, ప్రతాప్, లక్ష్మినారాయణ, నారాయణస్వామి, అమర, తదితరులు పాల్గొన్నారు

## కొల్హాపురం మహాలక్ష్మికి ఘనంగా పూజలు

అగళి, నవంబర్ 18 ప్రభాతవార్త



కార్తిక మాసం చివరి మంగళవారం సందర్భంగా రామాపురం గ్రామంలో వెలిసిన కొల్హాపురి మహాలక్ష్మికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. దేవి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో అలంకరించారు. మహిళలు కార్తిక దీపాలను వెలిగించారు. కార్తిక దీపం అనగా అంధకారాన్ని తొలగించి వెలుగును ఇవ్వడం, అంటే మనిషలోని అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని కలిగించడమే కార్తిక దీపం ప్రత్యేకత. ఈ కార్తిక దీప వేడుకలకు జడ్పిటిసి ఉమేష్ అన్నదానం చేయించారు. ముఖ్య అతిథులుగా జడ్పిటిసి ఉమేష్‌తోపాటు గ్రామస్తులు, భక్తులు మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు హాజరయ్యారు.

## ఎస్ఎస్‌బిఎన్‌లో విద్యార్థులకు నషా ముక్త్ భారత్ అభియాన్ పై అవగాహన కార్యక్రమం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త

స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మంగళవారం నషా ముక్త్ భారత్ అభియాన్ అన్న అంశంపై ఎన్ఎస్ఎస్ తరుపున అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మత్తుమందుల వాడకం వలన కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.సరిత, వెంకటేశ్వరరావు, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ బాబా ఫక్రుద్దీన్ భార్గవి, అధ్యాపకులు పుణ్యవతి, మధుసూధన, రేష్మా, మాలతి, జైను బేగం, సురేంద్ర, రాజకిషోర్ రేష్మా, మానస, కుమారి సుబహాన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## నాలుగు వక్కల వాహనాలు జప్తు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య పన్నుల కమిషనర్ ఆదేశాలు, సూచనల మేరకు అనంతపురము, కర్నూలు వాణిజ్య పన్నుల అధికారుల సంయుక్త బృందం సోమవారం, మంగళవారం రెండు రోజులు జాయింట్‌గా వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. అందులో భాగంగా గుత్తి టోలేట్ దగ్గర ఎటువంటి బిల్లులు లేకుండా కర్ణాటక నుండి వెళ్తున్న నాలుగు వక్కల వాహనాలను జప్తుచేయడం జరిగిందని, వీటి విలువ దాదాపు రూ.4 నుండి 5కోట్ల వరకు ఉంటుందని వాణిజ్య పన్నుల శాఖ అనంతపురము డివిజన్ జాయింట్ కమిషనర్ ఇందుకూరు హేమ తెలిపారు.

## జిల్లా స్థాయి కోకో అథ్లెటిక్స్ జట్ల ఎంపిక

అనంతపురం సిటీ, నవంబర్ 18 ప్రభాతవార్త



జిల్లా స్థాయి కోకో పోటీలకు ఎంపికైన బాలికల జట్టు

స్కూల్ గేమ్స్ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కోకో అథ్లెటిక్ పోటీలకు జట్లను మంగళవారం ఎంపిక చేశారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 బాలుర, బాలికల అథ్లెటిక్స్ పోటీలలో భాగంగా ఏడు డివిజన్ల నుంచి 560 మంది క్రీడా కారులు హాజరు కాగా వీరిలో ప్రతిభ కనబర్చిన క్రీడా కారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. అదే విధంగా అథ్లెటిక్స్ విభాగంలో అండర -17 బాలుర, బాలికల జిల్లా స్థాయి జట్టును సైతం ప్రతిభ కనబర్చిన క్రీడా కారులను ఎంపిక చేశారు. ఆయా జట్ల ఎంపికలో ఎస్జిఎఫ్ జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, సుహాసినిలతోపాటు పలువురు పిడిలు పాల్గొన్నారు.

# బదిలీపై సిఐ అయినప్పటికీ పోస్టు ఖాళీనే

- రాజకీయ కారణాలే కారణమా..
- పెన్నానది, కొండలు, గుట్టల్లో జోరుగా ఇసుక, ఎర్రమట్టి అక్రమరవాణ
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- అసాంఘీక కార్యకలాపాలకు పామిడి నిలయంగా మారనుందా..?



పామిడి, నవంబర్ 18 ప్రభాతవార్త

పామిడి పట్టణ పోలీస్‌స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఉమ్మడి కర్నూల్ జిల్లాకు బదిలీపై వెళ్ళగా ఇప్పటికీ ఆ పోస్టు ఖాళీగా ఉండటానికి రాజకీయ కారణాలే కారణమా.. అన్న సందేహాలు తలెత్తుతున్నాయి. ఇక్కడి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పోస్టు హాట్ టాఫిక్ కావటం ద్వార ఆ పోస్టుకు కళ్యాణదుర్గం సబ్-డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ సిఐ పేరును ప్రజాప్రతినిధి పోలీస్ ఉన్నతాధికారులకు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణ, కొండలు గుట్టలను తవ్వుతూ ఎర్రమట్టి యథేచ్ఛగా తరలుతుండటం, జోరుగా సాగుతున్న మట్కా, పేకాట కేంద్రాలు, గుట్కా, కర్ణాటక మద్యం, గంజాయి, బెల్టు షాపులు క్రయవిక్రయాలు అధికమౌతున్న నేపద్యంలో పామిడి అసాంఘీక కార్యకళాపాలకు నిలయంగా మారనుందా.. అన్న సందేహాలు తలెత్తుతున్న క్రమంలో పోటీ అధికం కావటంతో పోలీస్ ఉన్నతాధికారులు ఖాళీగా ఉన్నటువంటి సిఐ పోస్టును భర్తీ చేస్తారా.. లేక ఇంకొంతకాలం వేచిచూస్తారా.. అన్నది ప్రశ్నార్థకంగా మారుతోంది.

### నిరంతర ప్రక్రియగా ఇసుక అక్రమ రవాణా

పెన్నానది పరివాహక ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా నిరంతర ప్రక్రియగా కొనసాగుతుండటంతో పెన్నానది పరివాహక ప్రాంతంలో అనునిత్యం ట్రాక్టర్ల రద్దీ జాతరను తలపిస్తోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ ఇసుక రవాణాదారులకు పెన్నానది కాసుల పంట కురిపిస్తుండగా మామూళ్ళ మత్తులో జోగుతున్న అనేకమంది పోలీసులు సైతం అక్రమ ఇసుక రవాణాదారులకు అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి. పోలీస్ ఉన్నతాధికారులు అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి ఏదో మొక్కుబడిగా కాకుండా అనునిత్యం ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లపై మెరుపు దాడులు చేస్తూనే అక్రమ ఇసుక రవాణాదారుల ఆగడాలకు కళ్ళెం వేసి పెన్నానది పరివాహక ప్రాంతాన్ని పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు.

పోలీస్‌స్టేషన్‌లో మేమెంత చెబితే అంత అంటూ ఓ సామాని వర్గం సిబ్బంది

పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్ఓ అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని సమానంగా చూడాల్సివుండగా గత కొన్నేళ్ళుగా ఒకే సామాజిక వర్గానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వారి ద్వారనే అన్నింటినీ సమకూర్చుకుంటున్న క్రమంలో మేమెంత చెబితే అంత అంటూ ఆవర్గానికి చెందిన సిబ్బంది ఆడింది ఆట పాడింది పాట అన్న చందంగా వ్యవహరిస్తున్నట్లు పోలీసు వర్గాలే బహిరంగంగానే వాఖ్యానిస్తుండటం గమనార్హం. సిబ్బందికి స్టేషన్ డ్యూటీలు వేయటం, వసూళ్ళ పర్వం, పంచాయతీలు సైతం ఆ సామాజిక వర్గానిదే పైచేయిగా నిలుస్తుందని మిగిలిన సిబ్బందిని చులకనగా చూస్తూ పెత్తనం చెలాయిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. స్టేషన్‌కు ఎవరైనా ఫిర్యాదుదారులు వచ్చినా.. ఏవైనా పంచాయతీలు వచ్చినా.. ఆఖరికి అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత అనంతరం ఆ సామానిక వర్గం సిబ్బంది చెప్పినట్లు జరగాల్సిందే.. ఆడిగినంత సమర్పించాల్సిందే.. అంటూ పట్టుపడ్డ ఇసుక ట్రాక్టర్ల బాదితులు అనేకమార్లు స్టేషన్ బయట బహిరంగంగానే చర్చించుకున్న సంఘటనలు కో.కొల్లలు.

జోరుగా గుట్కా కర్ణాటక మద్యం విక్రయాలు

గుట్కా ప్యాకెట్లు, అక్రమ మద్యాన్ని కర్ణాటక నుండి ఇక్కడికి దిగుమతి చేసుకుంటున్న కొందరు వాటిని పలుచోట్ల దుఖానాల్లో గుట్టుచప్పుడు కాకుండా క్రయవిక్రయాలను కొనసాగిస్తున్నట్లు సమాచారం. అనంపురం జిల్లాకు సమీపంలో ఉన్నటువంటి బళ్ళారి నుండి గుట్కా, కర్ణాటక మద్యాన్ని ప్రతిరోజు వేకువజామున ఇక్కడికి తీసుకొస్తూ సొమ్ము చేసకుంటుండటం కొందరు పోలీసులు వారికి అండగా నిలుస్తున్నారన్నది పలువురి వాదన.

### గంజాయి మత్తులో యువత

పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో గంజాయి లభిస్తుండటంతో యువత దాని బానిసై మత్తులో ఊగిసలాడుతోందని పలువురు వాఖ్యానిస్తుండటం గమనార్హం. గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లలో ఉంచి ఒక్కో ప్యాకెట్‌ను రూ.500 నుండి రూ.1000 వరకూ విక్రయిస్తున్నట్టు హోటళ్ళు టీస్టాల్స్ వద్ద అనేకమంది బహిరంగంగా చర్చించుకుంటుండటం కొసమెరుపు.

విచ్చలవిడిగా అన్‌లైన్ మట్కా

గతంలో జిల్లాలోని గుత్తి, తాడిపత్రి, ధర్మవరం, హిందూపురం, ఉరవకొండ, గుంతకల్లు, బెళుగుప్ప, కళ్యాణదుర్గం, అనంతపురం, పెనుగొండ, కనేకల్లు ఇతరత్ర ప్రాంతాల్లో మట్కా కంపెనీలు వెలిసిన విషయం అందరికీ తెలిసిందే అయితే ప్రస్తుతం పామిడిలో అన్‌లైన్ మట్కా విచ్చలవిడగా కొనసాగుతుండటం పోలీసులు అడపా దడపా మట్కా బీటర్లను అదుపులోకి తీసుకుని అరెస్టులు చేస్తున్నప్పటికీ పూర్తిగా నిర్మూలించలేక పోతున్నారన్నది జగమెరిగిన సత్యం. ఓపెన్ ఊరుకోనివదు.. క్లోజ్ నిదురపోనివ్వదు అన్న చందంగా అన్‌లైన్ మట్కా మత్తులో యువత తమ భవిష్యత్తును అంధకారం వైపుగా తీసుకెళ్తుందనటంలో సందేహం లేదు.

### గ్రామీణ ప్రాంతాల్లో పేకాట కేంద్రాలు..?

గ్రామీణ ప్రాంతాల్లో పేకాట కేంద్రాలు నడుస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌కు ఈవిషయం తెలిసినప్పటికీ పేకాట కేంద్రాలను నిర్మూలించకుండా వారికి సహకరిస్తూ మామూళ్ళను దండుకున్నట్టు పోలీస్ వర్గాలే బహిరంగంగా చర్చించుకోవటం అప్పట్లో చర్చానీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ప్రస్తుత తరుణంలోనూ గ్రామీణ ప్రాంతాల్లో పేకాట కేంద్రాలను కొనసాగిస్తున్న నిర్వాహకులు వివిధ ప్రాంతాల్లో అక్కడక్కడ తమ మనుషులను ఉచి ఎవరైనా అధికారులు అటువైపు వెళ్తే వారి సమాచారాన్ని తమ మనుషుల ద్వార తెలుసుకుని వారొచ్చేలోపు స్థావరాలను మార్చివేస్తున్నట్లు గ్రామీణులు వాపోతున్నారు.

పుట్టగొడుగుల్లా బెల్టుషాపులు

గ్రామీణ ప్రాంతాల్లో బెల్టు షాపులు పుట్టగొడుగుల్లా పుటుకొచ్చాయంటూ గ్రామీణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ షాపులను తలపించేలా బెల్టు షాపులు నడుస్తున్నాయి. జనసంచారం అధికంగా ఉన్నటువంటి ప్రాంతాల్లో ఉన్నటువంటి బెల్టు షాపులు ఉండగా వాటిలో క్వార్టర్‌పై రూ.20 నుండి రూ.30 వరకూ మద్యం ప్రియుల నుండి అధనంగా వసూలు చేస్తూనే అక్కడే గ్లాసులు టచ్చింగ్‌కు అవసరమైన స్నాక్స్ సైతం అందుబాటులో ఉంచుతున్నప్పటికీ సంబందిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు గుప్పుమంటున్నాయి.

### కొండల్లో యథేచ్ఛగా ఎర్రమట్టి తవ్వకాలు

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం.. మానవాలి మనుగడకు చర్యలు చేపడుదాం.. అంటూ ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ కొందరు అక్రమార్కులు మాత్రం దనార్జనే ద్యేయంగా ప్రకృతి సహజ సంపదైన కొండల్లో యథేచ్ఛగా తవ్వకాలు చేపడుతూ ఎర్రమట్టిని పెద్దఎత్తున అక్రమ రవాణా చేస్తున్నారు. పర్యారణలో బాగమైన కొండలను తవ్వుతూ సొమ్ము చేసుకుంటున్నా అధికార యంత్రాంగం పట్టించుకోకపోవటం ఫలితంగా ప్రకృతికి మానని గాయంగా తయారై పర్యావరణానికి ముప్పు కలిగించి భవిష్యత్తు ప్రమాదకంగా మారే ప్రమాదముంది. ఇప్పటికైనా జిల్లా పోలీస్ ఉన్నతాధికారయంత్రాంగం స్పందించి పామిడికి నూతన సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌ను నియమించి పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో అక్రమ ఇసుక రవాణ, కొండలు గుట్టలను తవ్వుతూ ఎర్రమట్టి యథేచ్ఛగా తరలుతుండటం, జోరుగా సాగుతున్న మట్కా, పేకాట కేంద్రాలు, గుట్కా, కర్ణాటక మద్యం, గంజాయి, బెల్టు షాపులు క్రయవిక్రయాలుపై ప్రత్యేక దృష్టిని సారించి వాటి నిర్మూలను పటిష్టమైన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

